క్లుప్తంగా

అంకాలమ్మతల్లికి ప్రత్యేక పూజలు

వీరపునాయునిపల్లె : మండలంలోని పోచంరెడ్డి పల్లెలో అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట నిర్వహించి 41రోజులు పూర్తి కావడంతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, వైసీపీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

ఆర్టీపీపీలో మద్యం ప్రియులు అరెస్టు

ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు కాలనీలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న ఐదు మందిని గురువారం రాత్రి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు కలమల్ల ఎస్‌ఐ సంజీవరెడ్డి తెలిపారు. కాలనీలో రాత్రి పూట పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు ఆర్టీపీపీ ఉద్యోగులు, ముగ్గురు బయట వ్యక్తులు బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతుండగా అరెస్టు చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

జమ్మలమడుగు అర్బన్ సీఐ బదిలీ

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు అర్బన్ సీఐగా విధులు నిర్వహిస్తున్న సదాశివయ్య బదిలీ అయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి బదిలీపై కరుణాకర్‌ను జమ్మలమడుగు అర్బన్ సీఐగా నియమించినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

అనాథకు అంత్యక్రియలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న మేఐహెల్ప్‌యూ ఫౌండేషన్ సభ్యులు

జమ్మలమడుగు : పట్టణంలోని నాగులకట్టలో అనాథ శవానికి మేఐహెల్ప్‌యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. గురువారం రంగ రవికుమార్ అనే యువకుడు మరణించడంతో అతనిని అంత్యక్రియలు నిర్వహించటానికి బంధువులు ముందుకు రాకపోవడంతో స్థానికుల మేఐహెల్ప్‌యు చైర్మన్ మోరె లక్ష్మన్‌కు సంప్రదించడంతో ఈ అంత్యక్రియలు నిర్వహించారు.

నేత్రదానం

పులివెందుల టౌన్ : పట్టణానికి చెందిన నారాయణగారి వెంకటశేషయ్య గురువారం మృతి చెందారు. నేత్రదానానికి ఆయన కుటుంబ సభ్యులు అంగీకరిస్తూ స్నేహిత అమృతహస్తం సేవాసమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజుకు తెలిపారు. టెక్నీషియన్ హరీష్‌తో కలిసి ఆయన మృతుని స్వగృహానికి వెళ్లి పార్థివ దేహం నుంచి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని అగర్వాల్ నేత్రనిధికి పంపించారు.

పరామర్శ

పెండ్లిమర్రి : తుమ్మలూరుకు చెందిన మాజీ ఎంపీటీసీ ఉత్తన్న బుధవారం రాత్రి మృతి చెందడంతో ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి గురువారం నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

వల్లూరు : మండలంలోని పైడికాలువ గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఆర్‌సీఎం పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో జుబేద ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయం పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య సేవలు పొందాలని ఆమె కోరారు.

కంటి ఆరోగ్యంపై దృష్టి సారించాలి

కడప అర్బన్: కంటి ఆరోగ్యంపై దృష్టి సారించి, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం వలన కంటి వ్యాధులు అరికట్టవచ్చని డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు తెలియజేశారు. ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని కడపలోని పుష్పగిరి విట్రియో రెటినా ఇన్‌స్టిట్యూట్, కడపలోని డిబిసిఎస్‌తో కలిసి కలెక్టరేట్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు, డీపీఎం డాక్టర్ సునీత జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పుష్పగిరి కంటి ఆసుపత్రి యూనిట్ హెడ్ సూర్యప్రకాష్, జీఎం సురేష్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

29న దూదేకుల సింహ గర్జన

కడప రూరల్: ఈ నెల 29వ తేదీన గుంటూరులో నిర్వహించే నూర్‌బాష్ దూదేకుల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని ఏపీ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాయల్‌బాబు, రాష్ట్ర నాయకులు చిన్న రాజా, కేపీ హుస్సేన్ తెలిపారు. గురువారం స్థానిక వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు సింహ గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దూదేకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. కార్యక్రమంలో కమాల్‌బాష, మౌలాలి, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

అందరికి ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం



కమలాపురం : కిట్‌లను రోగులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



ఎర్రగుంట్ల : వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

కమలాపురం : ఆరోగ్యమే మహా భాగ్యం అని, ప్రజలందరికి మంచి ఆరోగ్యం అందించాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఎర్రగుడిపాడు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ తదితర శాఖల స్టాల్‌లను పరిశీలించి రోగులతో మాట్లాడారు. జగనన్న మీ కోసమే ఇవన్నీ చేస్తున్నాడని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మెడికల్ కిట్లను రోగులకు అందజేసి మాట్లాడారు. రెండు వారాల పాటు ఇంటింటికి తిరిగి రోగులను గుర్తించి వారిని శిబిరాలకు తరలించి రూ.1200 విలువ జేసే బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. అన్ని విభాగాల డాక్టర్లను ఒక చోటికి చేర్చి గ్రామంలోనే స్పెషలిస్ట్ వైద్య సేవలు అందించడం దేశంలో ఎక్కడా లేదన్నారు. నాడు–నేడు ద్వారా వైద్య శాఖలో అనేక సౌకర్యాలు కల్పించి వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేసిన ఘనత కూడా జగనన్నదేనన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, సర్పంచ్ వెంకటలక్షుమ్మ, మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ జ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు లక్ష్మి నారాయణరెడ్డి, కుమార్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. గురువారం సీకేదిన్నె జడ్పీ హైస్కూల్‌లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం స్థానిక వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ సునీతలను ప్రశంసించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో–కన్వీనర్ కళాయాదవ్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, ఎంపీటీసీ నాగరాజు, లక్ష్మీరెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, రిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.దీప్తి, తహసీల్దార్ ఎంపీ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మల్లేల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర క్రీడాఅథారిటీ డైరెక్టర్, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున గ్రామాల్లో జ్వరాల భారిన పడుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సన్నన్న, తహసీల్దార్ బాలనరసింహులు, ఎంపీడీఓ విష్ణుప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని ఎస్.పాలగిరి సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. అనంతరం పౌష్టికాహారానికి సంబంధించిన స్టాల్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. వలంటీర్లు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైద్య శిబిరం గురించి తెలియజేయాలన్నారు. అనంతరం ఆరోగ్య సురక్ష కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కమలాపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మండల వైద్యాధికారి జ్యోతి, మహమ్మద్ తాహా, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచు వెంకటసుబ్బన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మి, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు శ్రీనివాసుల్‌రెడ్డి, నాగమునిరెడ్డి, చెంద్రాయుడు, నాగభూషణం, జంగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : పేదోడి ఇంటి వద్దకే వైద్యులను పంపి వైద్యసేవలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని పులివెందుల నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కుమార్ల కాల్వ సర్పంచ్ కొవ్వూరు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గురువారం కుమార్లకాల్వ గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో కొందరికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, ఎర్రబొమ్మనపల్లె సర్పంచ్ లక్షుమయ్య, తహసీల్దారు రాజసింహ నరేంద్ర, ఎంపీడీఓ శివారెడ్డి, కడప జీజీహెచ్ వైద్యులు దీపక్ టోనీ రాజ్, రాజగోపీకృష్ణ, చక్రాయపేట, సురభి ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో

ఎర్రగుంట్ల : మండలంలోని మాలెపాడు గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్రజలకు వైద్యసేవలను అందించి మందులను ఉచితంగా అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారాన్న పరిశీలించి మాట్లాడారు. మాలెపాడులో గత ప్రభుత్వం హయాంలో వీధులలో కనీసం సీసీ రోడ్లు కూడా వేయలేదన్నారు. ఇప్పుడు ప్రతి వీధిలో రోడ్డు వేశామన్నారు. కార్యక్రమంలో మాలెపాడు గ్రామ సర్పంచ్ శకుంతలమ్మ, తహసీల్దార్ ఎ. నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఎస్.రంతుల్లయ్య, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని కొండూరులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించిన మాట్లాడారు. ఏచిన్న ఆరోగ్య సమస్య ఉన్నా ప్రజల చెంతకే వైద్యసిబ్బంది వచ్చి వైద్య సేవలు అందిచడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, రాజారెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.



చక్రాయపేట : కుమార్లక్వాల గ్రామంలో చికిత్సలు చేయించు కుంటున్న ప్రజలు



సీకేదిన్నెలో వైద్యులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి



తొండూరు : మల్లేల గ్రామంలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రతి ఒక్కరికి మేలు చేయడమే సీఎం ధ్యేయం



జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : ప్రతి ఒక్కరికి మేలు చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్థానిక శ్రీరామా టెంపుల్ సచివాలయం పరిధిలోని గోపివిహార్ వీధి, నగరిగుట్ట, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రతి ఒక్క కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా వెంటనే పరిష్కరించారు. ఇంకా ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అందరి బాగోగులు చూసుకుంటున్నారన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, వార్డు కౌన్సిలర్ లక్ష్మిప్రసన్న, వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, మెప్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్బీకేల ద్వారా రైతులకు సబ్సిడీ విత్తనాలు

సింహాద్రిపురం : మండల వ్యాప్తంగా ఆర్బీకేల ద్వారా రైతులకు సకాలంలో సబ్సిడీ శనగ విత్తనాలు అందాయని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎంపీపీ అరుణ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్తగా పాసుపుస్తకం వచ్చిన రైతులు, రైతు భరోసా అర్హత ఉన్న రైతులు ఈనెల 15వ తేదీలోపు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే వేసిన పంటకు తప్పనిసరిగా ఈక్రాప్ చేయించుకోవాలన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎక్కడాలేని విధంగా చీనీసాగు మొదటి స్థానంలో ఉందని చీనీరైతులు నూట్ లేకుండా పులివెందుల మార్కెట్‌యార్డులో విక్రయాలు చేసుకోవచ్చన్నారు. పంటలకు కావాల్సిన మల్చింగ్ సీట్ ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో రెండు హెక్టార్లకు అందించనుందని, అలాగే ఎస్సీ రైతులకు పవర్ స్ప్రేర్స్ 50శాతం రాయితీతో ప్రభుత్వం అందిస్తోందని హెచ్ఈఓ వీరారెడ్డి తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతుంటే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ఎంపీడీఓ పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ రీ సర్వే చేపట్టడం జరిగిందని, వీటిలో ఏమైనా సమస్యలు ఉంటే మళ్లీ భూమి రీసర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేస్తామని తహసీల్దార్ మహబూబ్‌బాషా తెలిపారు. కార్యక్రమంలో రైతు మండల సలహాదారుడు అరవిందనాథరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

15 నుంచి వాసవాంబ నవరాత్రి ఉత్సవాలు

కడప కల్చరల్ : శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి నవరాత్రి ఉత్సవాలను ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని కడప ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగా శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ బెస్తవేముల రామమహేష్, కోశాధికారి కాంభోజి గోపాలకృష్ణ తదితరులు తెలిపారు. గురువారం కడప నగరంలోని అమ్మవారిశాల ప్రాంగణంలోగల వాసవీ సదన్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు దసరా ఉత్సవాల వివరాలతో ప్రచురించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం సహాయ కార్యదర్శి చింతకుంట పుల్లయ్య, యాదాళ్ల రమణ, కోశాధికారి మేడా సుమంత్ కుమార్‌లు మాట్లాడుతూ ఆలయ చరిత్ర గురించి వివరించారు.

అమ్మవారి అలంకారాలు

ఉత్సవాల్లో భాగంగా ఈనెల 15న తొలిరోజు అమ్మవారికి దీక్షా బంధన అలంకారం, 16న శ్రీ రాజరాజేశ్వరీదేవి, 17న శ్రీ అన్నపూర్ణాదేవి, 18న శ్రీ గజలక్ష్మిదేవి, 19న శ్రీ మోహిని అలంకారం, 20న శ్రీ సరస్వతిదేవి, 21న శ్రీ త్రిపుర సుందరీదేవి, 22న శ్రీ మహిషాసుర మర్దిని అలంకారం నిర్వహిస్తారు. 23వ తేదీన విజయదశమి సందర్భంగా హోమాలు, శమీ దర్శనం, రాత్రి గ్రామోత్సవం ఉంటుందన్నారు. 24న రాత్రి పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

అధిక దిగుబడులను సాధించాలి

కడప అగ్రికల్చర్: శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటించి రైతులు అధిక దిగుబడులను సాధించాలని కృషి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త డాక్టర్ వీరయ్య సూచించారు. గురువారం కేవీకేలో ముద్దనూరు మండల వాటర్‌షెడ్ రైతులకు కేవీకే, జిల్లా నీటియాజమాన్యసంస్థ సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేవీకే నమూనా క్షేత్రంలో వానపాముల యూనిట్ల తయారీ కేంద్రం, బ్లాక్ బెంగాల్ మేకలు, గొర్రెల పెంపకం కేంద్రం, కోళ్ల పెంపక కేంద్రంతోపాటు చిరుధాన్యాల జోడించే యూనిట్, పుట్టగొడుగుల పెంపక కేంద్రంతోపాటు షెడ్ నెట్‌లో పెంచుతున్న వివిధ ఉద్యాన పంటలను, ప్రకృతి వ్యవసాయ విధానంలో పండిస్తున్న కంది, డ్రాగెన్‌ఫ్రూట్, చింత వంటి వాటిని వీక్షించారు. అనంతరం కేవీకే ద్వారా పండించిన వివిధ పంటల నాణ్యమైన విత్తనాలు, అంటు మొక్కలను, అలాగే వానపాముల ఎరువులు, పుట్టగొడుగులు, డ్రాగన్‌ఫ్రూట్, కూరగాయలను రైతులకు అందజేశారు. కేవీకే శాస్త్రవేత్తలు శిల్పకళ, సాయి మహేశ్వరి, మానస, మహేష్‌బాబు, స్వామి చైతన్యలతోపాటు వాటర్‌షెడ్ ప్రాజెక్టు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అభిప్రాయ సేకరణ విభాగం ఏర్పాటు

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో ఇంటర్నెట్ ఆధారిత అభిప్రాయ సేకరణ విభాగాన్ని ఏర్పాటు చేశారు. విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించే విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల నుంచి అభిప్రాయాలను ఆన్‌లైన్ ద్వారా తెలియజేసేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిప్రాయ సేకరణ పూర్తి పారదర్శకంగా, సులభతరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి, ఐక్యూఏసీ సెల్ డైరెక్టర్ డా. సుబ్రమణ్యం శర్మ పాల్గొన్నారు.

క్రీడలతో శరీరాన్ని పటిష్టంగా చేసుకోవచ్చు

పెద్దముడియం : విద్యార్థులు పాఠశాలలో జరిగే క్రీడలలో పాల్గొనటం వలన శరీరాన్ని పటిష్టంగా చేసుకోవటమే కాక దేనినైనా ఎదుర్కొనే శక్తి వస్తుందని తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. గురువారం పెద్దపసుపుల గ్రామంలో జమ్మలమడుగు నియోజకవర్గ స్థాయి అండర్ 14, 17 వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర పోటీలు జరిగాయి. ఈ పోటీలలో 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక అవుతారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీనువాసులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డొంకపల్లె గ్రామాన్ని పరిశీలించిన జేసీ



గ్రామస్తులతో చర్చిస్తున్నా జేసీ గణేష్‌కుమార్

కొండాపురం : మండలంలోని డొంకపల్లెను జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ గురువారం ఆర్డీఓ శ్రీనివాసులు, మండల తహసీల్దార్ శోభనబాబులతో కలసి పరిశీలించారు. గ్రామ సమీపంలోని ఎస్.తిమ్మాపురం చెరువు కింద ఉన్న డొంకపల్లె గ్రామాన్ని బ్యాక్ వాటర్ చుట్టుముడుతోందని ముంపు జాబితాలో చేర్చాలని ఆ గ్రామస్తులు కోరారు. దీంతో గ్రామం చుట్టు బ్యాక్ వాటర్‌ను వారు పరిశీలించి నివేదికను ప్రభుత్వంకు పంపుతామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్ఐ ఆనంద్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

భుజంగరావు సేవలు చిరస్మరణీయం

కడప ఎడ్యుకేషన్: ఆర్జేయూపీ సంఘం వ్యవస్థాపకులుగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ఎమ్మెల్సీ దివంగత భుజంగరావు సేవలు చిరస్మరనీయమని ఆర్జేయూపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసులు అన్నారు. భుజంగరావు 15వ వర్ధంతి సందర్భంగా గురువారం కడపలోని ఆర్జేయూపీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రెడ్డి, టీచర్స్ హోం ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, కుటుంబ సభ్యులు అనసూయదేవి, రాజగోపాల్, బృజేష్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో ఉన్నతశిఖరాలు

ఏఎఫ్‌యూ : వ్యక్తిత్వ వికాసంతో ఉన్నతస్థానాలకు చేరుకోవచ్చని రాజంపేట జ్యుడీషియల్ ప్రత్యేక మెజిస్ట్రేట్ విద్వాన్ పసుపులేటి శంకర్ పేర్కొన్నారు. గురువారం కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్, స్టెప్ సంయుక్త ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ – కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద, అబ్దుల్‌కలాం వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్టెప్ సీఈఓ సి.సాయిగ్రేస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న ఆశలు నెరవేర్చేలా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్ రెడ్డి, స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బారాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఉషామాధురీ, ఉదయప్రకాష్‌రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్ఐ ధనుంజయుడు

వేముల : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేముల ఎస్ఐ ధనుంజయుడు, ఏపీజీబీ మేనేజర్ చంద్రశేఖర్‌లు తెలిపారు. మండలంలోని వి.కొత్తపల్లె గ్రామంలో వేముల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించి వారు మాట్లాడారు. కొత్త మొబైల్ నెంబర్ల నుంచి వచ్చే లింకులను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దన్నారు. ఎవరైనా అపరిచితులు మీ యొక్క బ్యాంకు నెంబరు, ఓటిపి, పిన్ నెంబర్లను ఇతరులకు చెప్పవద్దని సూచించారు. ఘర్‌ఘర్ కెసీసీ అభినయ కార్యక్రమంలో భాగంగా కొత్తగా పంట రుణాలు మంజూరు చేస్తున్నామని, ఎవరైనా రైతులు పొలం ఉండి పంట రుణం తీసుకోనివారు ఉంటే వారి బ్యాంకు పాసుపుస్తకం, పొలం పాసుపుస్తకాలతో బ్యాంకులను సంప్రదించాలని మేనేజర్ కోరారు. కార్యక్రమంలో స్వయంసహాయక సంఘాల సభ్యులు, డ్వాక్రా మహిళలు, వీఏఓలు, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ తేజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ నిర్వహణాధికారులకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణమూర్తి

సింహాద్రిపురం : స్థానిక మండల సభాభవనంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి అధ్యక్షతన గురువారం గ్రామ ఫెసిలిటేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల్లో ఉండే పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లను గ్రామ నిర్వహణ అధికారులుగా నియమించారు. పంచాయతీ అభివృద్ధి సూచికల తయారీపై గ్రామ ఫెసిలిటేటర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 శాఖలకు సంబంధించి అభివృద్ధి పనుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభివృద్ధి భారత ప్రభుత్వానికి తెలుస్తుందన్నారు. దీంతో ఆ శాఖలలో జరిగే అభివృద్ధిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని రంగాల్లో జరిగే అభివృద్ధి తెలిపి అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలి

తొండూరు : రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి మంచి దిగుబడులు సాధించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వసంతకుమారి తెలిపారు. గురువారం మండలంలోని బొడివారిపల్లెలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కెఎఫ్‌డబ్ల్యూ ద్వారా వ్యవసాయ విధానాల పరిస్థితులపై క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు ఏ విధంగా వ్యవసాయం చేపట్టాలి.. అందుకు సంబంధించిన సేంద్రీయ ఎరువులను ఏ విధంగా వాడాలి.. అన్న విషయంపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో సర్పంచ్ గురుమోహన్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనాథరెడ్డి, సూపర్‌వైజర్ నవీన్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

దసరా బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన



శివాలయం సెంటర్‌లో సీఐలతో మాట్లాడుతున్న ఏఎస్పీ ప్రేరణాకుమార్

ప్రొద్దుటూరు క్రైం : రానున్న దసరా ఉత్సవాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను ఏఎస్పీ ప్రేరణా కుమార్ గురువారం సాయంత్రం పరిశీలించారు. సీఐలతో కలిసి ఏఎస్పీ నవరాత్రి ఉత్సవాలు జరుగనున్న ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించారు. శివాలయం, చెన్నకేశవస్వామి ఆలయం, రత్నాల వెంకటేశ్వరస్వామి ఆలయం, రాజరాజేశ్వరి ఆలయం, చౌడేశ్వరి ఆలయాలను సందర్శించి కమిటి సభ్యులతో మాట్లాడారు. అలాగే మున్సిపల్ అనిబిసెంట్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఏఎస్పీ పరిశీలించారు. ప్రజల భద్రతకు సంబంధించి నిర్వాహకులకు సూచనలు చేశారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ఏర్పాట్ల గురించి సీఐలతో చర్చించారు. ఏఎస్పీ వెంట టూ టౌన్ సీఐ ఇబ్రహీం, త్రీ టౌన్ సీఐ నారాయణయాదవ్, ట్రాఫిక్ సీఐ యుగంధర్‌లు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరు గ్రామంలో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ రమణా రెడ్డి మా ట్లాడుతూ వరి పైరులో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రైకోడెర్మావిరిడి, సూడోమోనాస్ జీవన ఎరువుల ఉపయోగాలను రైతులకు వివరించారు. ఊటుకూరు కీటక పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ రైతు లు వరి సాగుకు ఎంచుకోవాల్సిన విత్తన రకాలు, విత్తన శుద్ధి, నారు మడులలో వచ్చే చీడపీడలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్: కడప డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఎన్ఎంయూఏ రీజినల్ ప్రెసిడెంట్ నాగముని, సంయుక్త కార్యదర్శి దాస్ కోరారు. గురువారం కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణలో అధికారుల తీరును నిరసిస్తూ డిపో కార్యదర్శి సగినాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లను బలవంతంగా టిమ్ డ్యూటీలకు పంపడం దారుణమన్నారు. రద్దు పరిచిన సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. వెహికల్ కండీషన్‌ను పూర్తి స్థాయిలో మెరుగు పరచాలని తెలిపారు. కండక్టర్లు, డ్రైవర్ల ఫిక్స్‌డ్ చార్టును వేయాలని కోరారు. డిపో అధికారులు అసోసియేషన్ నాయకుల పట్ల అనుచిత వైఖరిని విడనాడాలన్నారు. అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలన్నారు. డిపో గ్యారేజీలో ఉద్యోగులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. డిపో అధ్యక్షులు జయరాం, కోశాధికారి టీఎం బాష, వైస్ ప్రెసిడెంట్ నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.